https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 | మంగళవారం అక్టోబర్ 03-2023 | https://vijayamdaily.com





# లోక్ సభ అభ్యర్థిగా "షర్మిళ"

- ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా అవకాశం..?
- వైఎస్ఆర్టీపీ విలీనంకు ముహూర్తం ఖరారు
- ఈనెల 5న ఢిల్లీలో విలీనం చేయనున్న షర్మిళ
- ఢిల్లీ పెద్దలతో చర్చలు సఫలం
- మధ్యవర్తిగా వ్యవహరించిన డీకే.శివకుమార్
- ప్రస్తుతం చత్తీస్ గఢ్ ప్రచార కర్తగా.. ఆ తరువాత తెలంగాణకు ఎంపీగా
- రేపు అధికారికంగా ప్రకటించనున్న వైఎస్ షర్మిళ

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా నూతన పార్టీని ఏర్పాటు చేసిన వైఎస్ షర్మిళ.. ఆ పార్టీని విలీనం చేసేందుకు మహూర్తం ఖరారైంది.. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ అగ్రనేతలతో జరిగిన చర్చలు ఫలించినట్లు తెలుస్తోంది.. పార్లమెంట్ స్థానంతో పాటు, ఆమె కోరిన వ్యక్తికి భవిష్యత్ లో ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని మాటిచ్చినట్లు తెలుస్తోంది.. ప్రస్తుతం దీంతో అంగీకరించిన వైఎస్ షర్మిళ ఈనెల 5న వైఎస్ఆర్ టీపీ పార్టీని విలీనం చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో వైఎస్ షర్మిళతో పాటు ఆ పార్టీ కీలక నేతలు సైతం కాంగ్రెస్ లో చేరనున్నారు. ఢిల్లీ పెద్దలతో జరిగిన చర్చల అంశాలను బుధవారం మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది.. ఢిల్లీలో జరిగిన చర్చ అంశాలపై 'విజయం' ప్రతినిధి అందించే ఎక్స్ క్ల్యూజివ్ రాజకీయ విశ్లేషణాత్మక కథనం మీ కోసం.. 3లో..

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలనేదే సీఎం లక్ష్యం

- గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కేసీఆర్ ది
- ఖమ్మం నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి మంజూరు చేశాం
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు బుద్ధి చెప్పాలి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ అజయ్

5లో..



# సంక్షేమంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్


2లో..

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందేలా చూసిన ఘనత మా ప్రభుత్వానిదే.

రూ.1.06 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

# అంతా గాంధీజీ స్మరణలోనే..!

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా మహాత్ముడి జయంతి వేడుకలు
- పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన మంత్రి పువ్వాడ, కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు
- మధిరలో నివాళ్లు అర్పించిన సీఎల్పీనేత భట్టి విక్రమార్క వివరాలు 6లో..



# యువత దేశానికి వెన్నుముక : ఎమ్మెల్యే కందాళ

- చదువుకు కులాలు అడ్డు కావొద్దు
- మీకు అండగా ఉంటానని హామినిచ్చిన ఎమ్మెల్యే
- మాకు అండగా ఉండేవారికే మా మద్దతు అంటున్న యువత 2లో..



# సంక్షేమంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్

(రఘునాథపాలెం-విజయంన్యూస్)

సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రఘునాథపాలెం మండల కేంద్రంలో రూ.1.06 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. తొలుత రఘునాథపాలెం మండల కేంద్రంలోని సెంటర్ లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. అనంతరం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.84.50లక్షలతో నిర్మించిన 24-సీసీ రోడ్ల ను ప్రారంభించారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్స్ ను ప్రారంభించారు. జీపీ ఫండ్స్ నిధులు రూ.7లక్షలతో ఎర్పాటు చేసిన ఓపెన్ జిమ్, రూ.5 లక్షలతో ఎర్పాటు చేసిన హరితహారం నర్సరీ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. రఘునాథపాలెం మండలంగా నామకరణం చేసిన తరువాత మనడలంకు మహర్దశ పట్టింది. మండల హెడ్ క్వార్టర్స్ గా అన్ని సదుపాయాలు కల్పించినం. ఖమ్మం నగరంకు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ కనీస మౌలిక వసతులు లేకుండా పోయింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు మండ లం కు ఒక స్వరూపం లేదు. ఒక్కో పని చేసుకుంటూ కోట్ల రూపాయలు మంజూరు చేసి ఇంతటి స్థాయికి తీసుకురాగలిగినం. రఘునాథపాలెం గ్రామం కే రూ.83 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అన్ని ప్రధాన రోడ్లు వేసినమన్నారు. ఈ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అనేక మార్లు పాలించింది. ఏం చేసిందో మీరే చెప్పాలి.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు ఇచ్చింది ఎంత..? కేవలం రూ.200.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఇస్తుంది ఎంత రూ.2 వెలు.. ఇప్పుడు కొత్తగా నాలుగు వేలు ఇస్తాం అని ప్రగల్భాలు పలుకుతున్నారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ కు దమ్ముంటే ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చి చూపించాలి అని సవాల్ చేస్తున్న..ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్న మీ రాష్ట్రాల్లో ఇవ్వండి. తర్వాత తెలంగాణలో ఇవ్వొచ్చు.. చేతకాని మాటలు చెప్పడం చాలా తేలిక.. అది ఇచ్చేదా .. సచ్చేదా.. అని ప్రశ్నించారు. 2014 కి ముందు రైతులకు కరెంట్ ఉండ ేదా.. అసలు వ్యవసాయంకు ఉచిత విద్యుత్ ఇచ్చారా.. అసలు కరెంట్ ఉండేనా..అని అన్నారు. రైతులకు లేదు.. ప్రజల గృహాలకు లేదు.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ముఖ్యమంత్రి కేసీఅర్ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను ఉచితంగా ఇస్తుందా లేదా చెప్పాలని ప్రశ్నించారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు భీమ, రైతు బంధు, ఎరువులు, ఇలా అనేక కార్యక్రమాలు రైతులకు అందిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రతీ వ్యక్తికి, ప్రతీ కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించాం.... ఇచ్చిన హామీలు నెరవేర్చినమన్నారు. సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర దేశంలోనే నెంబర్ 1 గా నిలిచింది. పేదరిక నిర్మూలనలో, సంక్షేమ పథకాల అమలులో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ మనిషికి, ప్రతి కుటుంబానికి ఏదో రకంగా సంక్షేమ పథకం అందేలా చూసిన ఘనత మా ప్రభుత్వానిదేనన్నారు. రైతు బంధు, బీమా లాంటి పథకాలే గాకుండా, మైనారిటీలకు షాదీ ముబారక్ పథకంతో పాటు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి ప్రస్తుతం రఘునాదపాలెం మండలంలో చూస్తున్నారని అన్నారు. ఇది కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ను గెలిపించాలి. ఇక్కడ నన్ను గెలిపిస్తే అక్కడ కేసీఅర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఇంతకు రెండింతలు అభివృద్ధిని మీరు చూస్తారు. బీఆర్ఎస్ కు ఓటు వేయడం ద్వారా ఇపుడు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.



## యువత దేశానికి వెన్నుముక : ఎమ్మెల్యే కందాళ

(కూసుమంచి-విజయంన్యూస్)

దేశానికి యువతే వెన్నుముక అని, యువతతోనే ఏదైనా సాధించగలమని, అలాంటి యువతను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. యువకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువతను పట్టించుకునే వారే లేరని, యువత సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తానని, గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తానని హామినిచ్చారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం పనిచేసేవారిని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. దీంతో యువకులు మాట్లాడుతూ పనిచేసేవారికే మా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని తెలియజేశారు. పనితనం,దానగుణం నచ్చి పార్టీలకు అతీతంగా మేము మీతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము అని ఎమ్మెల్యే కందాళ కి తెలియజేశారు.



## నా ఆశయం, నా కోరిక ప్రజల కోసం పనిచేయడమే : ఎమ్మెల్యే కందాళ..

ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలేం గ్రామంలో ఏర్పాటు చేసిన పద్మ శాలి సంఘం ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా హాజరైన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్షన్ అనంతరం ఎం.వెంకటాయపాలేం ను మండలం చెపిస్తా,దానితో పాటుగా సకల వసతులతో మోడల్ మండలంగా తీర్చిదిద్దుతా అని హామీ ఇస్తున్నాను.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిన 50 కుటుంబాలు..



## కండువ కప్పి స్వాగతం పలికిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న అధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తురక వెంకన్న, శాగ బగ్గలయ్య, చెరుకుపల్లి రాంబాబు, జీ నాగేశ్వర రావు, పత్తికొండ వెంకటేశ్వర్లు, జి పుల్లారావు, పాముల కృష్ణమూర్తి, చౌడబోయిన రాందాసు, మదాసి జనార్ధన్, తాటికొండ మోహన్ రావు, పొడకంటి వేణు, పిల్లలమర్రి తిరుపతయ్య, బంగారు సత్యనారాయణ, సంకీసుల వెంకటేశ్వర్లు, వెంకట రమణ, చెరుకూరి సుధాకర్, కోటిబోయిన పర్వతాలు, కళ్లెం సత్తిరెడ్డి, ఆలేటి రాము, బ్రహ్మం, నల్లబెల్లి సోమ శేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, రామారావు తదితరులు ఉన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు తెలిసేలా వివరించి ఓటు అభ్యర్ధించి పార్టీ ని అఖండ మెజారిటీ తో గెలిచేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మయోర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న, విద్యుత్ డివిజన్ అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, కొప్పెరా నర్సింహా రావు, దడాల రఘు, సుంకర సతీష్, లింగయ్య, బాసిపొంగు వెంకటేశ్వర రావు, గంగరబోయిన రవి తదితరులు ఉన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# లోక్ సభ అభ్యర్థిగా 'షర్మిళ'

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సామాజిక తెలంగాణే లక్ష్యంగా, రాజన్న రాజ్య స్థాపనే ధ్యేయంగా స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తనయురాలు వైఎస్ షర్మిళ తండ్రి వైఎస్ఆర్ పేరుతో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించారు. పార్టీ బలోపేతం కోసం శతవిధాల ప్రయత్నాలు చేశారు.. ఖమ్మం జిల్లా కేంద్రంగా బహిరంగ సభను ఏర్పాటు చేసి అద్భుతమైన స్పీచ్ తో అదరగొట్టిన వైఎస్ షర్మిళ, అదే రోజున పార్టీ పేరును ప్రకటించారు. ఆ తరువాత తండ్రి జయంతి రోజున పార్టీ జెండాను విడుదల చేశారు. పార్టీ స్థాపించిన కొద్ది నెలల వరకు పార్టీ జడ్ స్పీడ్ లో దూసుకపోయిన వైఎస్ఆర్ టీపీ పార్టీ ఆ తరువాత బ్రేక్ లు పడుతూ వచ్చాయి.. కోటి ఆశలతో పార్టీని స్థాపించి అదే ఊపుతో పాదయాత్ర చేపట్టిన వైఎస్ షర్మిళకు తెలంగాణ ప్రజలు ఊహించని షాక్ ఇచ్చారు.. పార్టీ అవిష్కరణ సమయంలో చేరిన నేతలు మినహా ఆ తరువాత పెద్దగా చేరికలు కనిపించలేదు.. పైగా పార్టీలోకి వచ్చిన వారు తిరిగి వెనుదిరిగి వెళ్లిపోయారు.. ఫలితంగా పార్టీని నడపడం కష్టమని భావించిన వైఎస్ షర్మిళ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీలో విలీనం చేస్తే బాగుంటుందని భావించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేందుకు వైఎస్ షర్మిళ సంసిద్ధమైయ్యారు.. అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని కలిసిన వైఎస్ షర్మిళ.. తను స్థాపించిన పార్టీని విలీనం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పగా, వారు అంగీకరించారు. అయితే టిక్కెట్ల విషయంలో కొంత ఇబ్బందులు రావడం, వైఎస్ షర్మిళ



పార్టీలో చేరిక విషయంపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కేంద్రమాజీ మంత్రి రేణుక చౌదరి లాంటి వారు వ్యతిరేకించడంతో ఆమె పార్టీ విలీన ప్రక్రియ ఆలస్యమైంది.

## తెలంగాణలో ప్రభుత్వమే లక్ష్యంగా

వైఎస్ షర్మిళ తెలంగాణలో పార్టీని స్థాపించి అధికారంలోకి రావాలని సంకల్పించారు. అందులో భాగంగానే 2021 సంవత్సరంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించారు. ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ వేదికగా పార్టీని స్థాపించారు. భారీ బహిరంగ సభను నిర్వహించిన ఆమె పార్టీ జెండా, ఏజెండాను ప్రకటించి, ఆ తరువాత సెప్టెంబర్ 2న పార్టీ జెండాను అవిష్కరించారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వంపై మండిపడుతూనే ఉన్నారు. నిరుద్యోగ సమస్యపై, యువత సమస్యలపై, రైతుల కోసం అనేక పోరాట కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు వైఎస్ షర్మిళను అనేక ధఫాలుగా అరెస్ట్ లు చేయడం జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలపై వైఎస్ షర్మిళ తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడంతో జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. ఎప్పుడైతే షర్మిళ జైలుకు వెళ్లిందో..? పార్టీ పరిస్థితి తెలంగాణలో దయనీయంగా మారింది.. పార్టీని నడిపించే అవకాశాలపై నీళ్లు జల్లినట్టైంది.. దీంతో కాలక్రమేనా వైఎస్ షర్మిళ పార్టీలోకి వలసలు తగ్గాయి. సీనియర్ నాయకులు, ముఖ్యనాయకత్వం పార్టీ వైపు చూడటం లేదు. మీటింగ్ లకు హాజరవుతున్న జనం పార్టీలో చేరే విషయంలో వెనకడుగు వేస్తున్నారు.

## పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రమాణం

వైఎస్ షర్మిళ రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ కరుణగిరి సమీపంలో పార్టీ కార్యాలయం, ఇళ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అందుకు స్థలాన్ని నిర్ణయించి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఆమె పాలేరు ప్రజల సాక్షిగా, పాలేరు మట్టి సాక్షిగా పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానని మాటిచ్చారు. పాలేరు బిడ్డగా అడుగుతున్న ఆశీర్వదించాలని కోరారు. ఆ తరువాత ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. అందుకు గాను పాలేరు నియోజకవర్గంలో సర్వే చేయించగా, కొంత పర్సంటేజీ మాత్రమే గెలుపుకు అవకాశాలు రావడంతో ఆమె డైనమాలో పడినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ గూటికి వైఎస్ షర్మిళ

వైఎస్ షర్మిళ కాంగ్రెస్ గూటిలో చేరేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు ఆమె గత కొద్ది రోజులక్రితం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను ఢిల్లీలోని వారి స్వగ్రామంలో కలిసి పార్టీలో చేరే విషయంపై చర్చించారు. దీంతో సోనియా, రాహుల్ గాంధీలతో జరిగిన చర్చలు సఫలమైయ్యాయి. కాగా పార్టీని సీట్ల విషయంలో షర్మిళను అడిగగా, ఆమె కొన్ని షరతులు పెట్టారు. పాలేరు టిక్కెట్ కావాలని, తనతో పాటు మరో ఇద్దరికి టికెట్లు ఇవ్వాలని కోరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం పాలేరు టిక్కెట్ విషయంలో ఏమాత్రం సంధ ఇవ్వలేదు. పాలేరు టిక్కెట్ ఇవ్వలేమని తెల్చి చెప్పేశారు. రాజ్యసభకు అవకాశం కల్పించి



ఏపీ రాజకీయాల్లో కీలక పదవి ఇస్తామని ఢిల్లీ పెద్దలు చెప్పగా, షర్మిళ నిరాకరించింది. కొద్ది రోజుల వరకు సమయం ఇచ్చింది. కానీ ఢిల్లీ పెద్దల నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో మళ్లీ వైఎస్ షర్మిళ బెంగుళూరు పయనమైయ్యారు. అక్కడ డీకే శివకుమార్ ను కలిసి మాట్లాడగా, సీట్ల విషయంపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి చెబుతానని అన్నారు. అప్పటికి పూర్తి స్థాయిలో సమాచారం రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సలహాదారుడైన సురేష్ ను కలిసి చర్చలు జరిపారు. ఆయన దూతగా ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించగా సోనియా, రాహుల్ గాంధీ అంగీకరించి ఢిల్లీకి రావాలని పిలుపునిచ్చారు. దీంతో సోమవారం ఢిల్లీ వెళ్లిన వైఎస్ షర్మిళ, రాత్రి 8గంటలకు రాహుల్ గాంధీతో బేటి అయ్యారు. సుమారు గంట పాటు చర్చించుకున్న ఇద్దరు నేతలు పలు డిమాండ్ల విషయంలో సర్దుబాటు కావడంతో చర్చలు సఫలమైయ్యాయి.

## ఖమ్మం ఎంపీగా షర్మిళా

పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తానని మట్టి సాక్షిగా చెప్పిన వైఎస్ షర్మిళ.. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని తెలంగాణ వచ్చిన అనంతరం కొంత మంది సీనియర్ రాజకీయ నేతల సలహా మేరకు ఎంపీగా పోటీచేయాలని చెప్పడంతో ఆమె నిర్ణయించారు. అయితే ఏపీ నుంచి పోటీ చేయాలని ఢిల్లీ పెద్దలు చెప్పగా వైఎస్ షర్మిళ అంగీకరించలేదు.. తెలంగాణలోనే ఉంటానని, తెలంగాణలోనే ప్రచారం చేస్తానని, తెలంగాణలో సీఎం కేసీఆర్ ను దింపేచే వరకు పోరాటం చేస్తానని తెల్చి చెప్పినట్లు తెలిసింది. దీంతో వైఎస్ షర్మిళ కు ఖమ్మం లోక్ సభ టిక్కెట్ ఇస్తే బాగుంటుందని, సర్వేలు కూడా అదే చెబుతున్నాయని డీకే.శివకుమార్ ఏఐసీసీ అగ్రనేతలకు చెప్పినట్లుగా తెలుస్తుంది. దీంతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంగీకరించినట్లు తెలుస్తోంది.. ఇదే విషయంపై ఖమ్మం ఎంపీగా పోటీ చేసేందుకు అంగీకరించిన వైఎస్ షర్మిళ, ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని అడిగినట్లు సమాచారం. కాగా రాహుల్ గాంధీ అంగీకరించినట్లు తెలుస్తోంది.దీంతో ఇరువురి చర్చలు సఫలం కావడంతో పార్టీలో చేరిక గురించి చర్చించగా, ఈనెల 5న పార్టీలో చేరాలని రాహుల్ గాంధీ సూచించినట్లు విస్వసనీయ సమాచారం. అదే జరిగితే ఈనెల 5న వైఎస్ఆర్ టీపీ పార్టీకి పుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయితే ఖమ్మం లోక్ సభ అభ్యర్థిగా వైఎస్ షర్మిళాను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలు ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాల్సిందే.?

# ఖమ్మంలో కాంగ్రెస్‌లోకి వలసలు

**కాంగ్రెస్‌లో చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ అండ్ టీమ్**

**పెద్దసంఖ్యలో యువకులకు కండుక కప్పిన పొంగులేటి**



**(ఖమ్మం-విజయంన్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఖమ్మం నగరానికి చెందిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని యూత్ సభ్యులు సుమారు 200మంది పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకునికి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన అనతి కాలంలోనే బ్యాక్ లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేస్తామన్నారు. పార్టీలో చేరిన పారా సాయిఉదయ్ కిరణ్ తో పాటు అతని అనుచరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువకులందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ సభ్యులు పొంగులేటిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలదే కీలక పాత్ర

**- నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి**




**ఖమ్మం, అక్టోబర్ 2(విజయంన్యూస్):** ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు అమలు చేయలేకపోయాయని, ఓటమి ఖాయమని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సోమవారం ఖమ్మం నియోజకవర్గస్థాయి సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఏవో కొన్ని సంక్షేమ పథకాలు ప్రకటించి, ఓటర్లకు డబ్బు పంపిణీ చేసి మళ్ళీ అధికారంలోకి రావచ్చని కలలు కంటున్నాయని, ప్రజలను ప్రలోభాలతో ఎంతో కాలం మభ్యపెట్టలేరని, ఇప్పటికే ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో విసిగిపోయారని అన్నారు. కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రధాని మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నాడని, జాతీయ పరిశ్రమలన్నింటిని కారు చౌకగా పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నాడని, మరోపక్క మతోన్మాద భావాలను అన్ని రంగాల్లో వ్యాపింపచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాతంత్ర, వామపక్షశక్తులు పోరాడుతున్నాయని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని అమలు కాని వాగ్దానాలు చేసి మాటల గారడితో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిందని, నేడు ఆ తప్పుడు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, బిఆర్ఎస్ ఓటమి దగ్గరలోనే ఉన్నదని అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక భావాలు కలిగిన ఖమ్మం జిల్లా ప్రజలు మతోన్మాద శక్తులతో మమేకమైన బి.ఆర్.యస్.ను, మతోన్మాద పార్టీ అయిన బిజెపిని జిల్లా నుండి తరిమికొట్టడం ఖాయం అన్నారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఇతర వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తుందని, రాబోయే ఎన్నికల్లో వామపక్షాల పాత్ర కీలకంగా వుండబోతోందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఇన్ఛార్జ్ యర్రా శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ సమీనా, ఖమ్మం 1 టౌన్, 2టౌన్, 3 టౌన్, హవేలీ, అర్బన్, రఘునాధపాలెం మండలాల కార్యదర్శులు ఎం ఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, ఎస్.కె .వి.ఏ. మీరా, ఎస్. నవీన్ రెడ్డి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నర్రా రమేష్, శీలం వీరబాబు, వీరభద్రం, పత్తిపాక నాగ సులోచన, అమరావతి, యాదగిరి, మురారి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా కమీషన్ కోసం గళం విప్పిన జర్నలిస్టులు

## మీడియకు భద్రత కల్పించాలని గాంధీజీకి మొరపెట్టుకున్నపాత్రికేయులు

## టియుడబ్ల్యుజె ఐజెయు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ఖమ్మం,అక్టోబర్ 02(విజయంన్యూస్)

ప్రజా స్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియ రంగాన్ని పరిరక్షించాలని,మీడియాకు భద్రత కల్పించి ,మీడియ కమీషన్ ను వేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా టియుడబ్ల్యుజె (ఐజెయు) ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలను చేపట్టి జాతీపిత మహత్మగాంధికి మొరపెట్టుకున్నారు.పలు చోట్ల మహత్మగాంధి తోపాటు ఆర్డీవోలకు,తహసిల్దార్లకు మెమోరాండం సమర్పించారు. వైరా లో ఎంపి నామ నాగేశ్వర్ రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గాంధీచౌక్ లోని మహత్మగాంధి విగ్రహం వద్ద జర్నలిస్టులంతా నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులను చేతబట్టి సెవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు. మీడియాతో పాటు మీడియా లో పనిచేసే వ్యక్తులకోసం భద్రతా చట్టంను అమలు చేయాలని, విభిన్నమైన రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో మీడియా కమీషన్ వేయాలని,జర్నలిస్టుల రైల్వే పాస్ లను పున:రుద్దరించాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ మాట్లాడ్తూ దేశంలో బిజెపి పాలన వచ్చిన తరువాత మీడియకు రక్షణ లేకుండా పోయిందని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను నిర్వీర్యం చేశారని విమర్శించారు.ఎలక్ట్రానిక్ మీడియాకోసం కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకరావాల్సిన అవసరం ఉందన్నారు. టియుడబ్ల్యు జె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్




జాతీయ కార్యనిర్వాహక కమిటీ బీహార్ రాజధాని పాట్నాలో తీసుకున్న నిర్ణయం మేరకు జాతీపిత మహాత్మా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీని 'డిమాండ్స్ డే'గా పాటించాలని దేశవ్యాప్త పిలుపు ఇచ్చారని అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.జాతీపిత గాంధిజి కూడా ప్రముఖ పాత్రికేయుడు సంపాదకుడని నేటి పాలకులు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఆయనకే మొరపెట్టుకుంటున్నామన్నారు.బిజెపి పాలనలో మీడియాలో కార్పోరేట్ శక్తులు,విదేశి పెట్టుబడులను జోప్పించి మీడియాను తమగుప్పిట్లో పెట్టుకుంటుందని, నిజాలను వెలికితీసిన వారిని అవసరం అయితే హత్య కు కూడా వెనుకడలేదన్నారు.అందుకోసం మీడియా వ్యక్తుల కోసం భద్రతా చట్టం ను తీసుకరావాలని డిమాండ్ చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో రాజకీయనేతలను తీసుకరావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సీనియర్ పాత్రికేయులను,రిటైర్డ్ జడ్జీలతో ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాను పరిరక్షించాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఖదీర్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు మాట్లాడ్తూ దేశంలోని మీడియా దృష్టాంతంలో అంటే ప్రింట్ ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియాలోకి వెళ్లడానికి భిన్నమైన రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు కాలగమనంలోఎలక్ట్రానిక్ మీడియా , తరువాత డిజిటల్ మీడియా ప్రవేశంతో మీడియా తీవ్ర మార్పులకు గురైందని ఈ నేపధ్యంలో మీడియా కమీషన్ లోకొత్త సంస్కరణలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా కోశాధికారి జనాత శివ, జిల్లా నాయకులు దువ్వా సాగర్, తాళ్ళూరి మురళీ,జనార్ధనచారి, రమేశ్, పెంద్ర అంజయ్య, కళ్యాణ్, సత్యనాయణ,ఎల్లక్టానిక్ మీడియా జిల్లా నాయకులు మామిడాల భూపాల్ ,కె వెంకటేశ్వర్లు(కెవి),యాకేశ్, టియుడబ్ల్యుజె నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం,మేడి రమేశ్ ,రాంచంద్రమూర్తి,గడల నర్సింహ్మారావు, ఏలూరి వేణుగోపాల్, రాయల బసవేశ్వర్ రావు, నారాయణరావు, వీడియోజర్నలిస్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అలస్యం అప్పారావు, జకీర్ హుస్సెన్, సుధాకర్, వెంకట్, హర్షిద్, వినయ్, సంపత్, ఉపేందర్, శ్రీధర్,శరత్, విజయ్, రామారావు తతదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

జర్నలిస్టులు చేసిన ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలిపింది. నగర కమిటీ అధ్యక్షులు మమ్మద్ జావేద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డి సౌజన్య తదితర నాయకులు జర్నలిస్టుల ఆందోళనకు మద్దతు తెలిపారు.



## లింగాల కరుణమ్మకు నివాళులర్పించిన మల్లు భట్టి విక్రమార్క

(వైరా-విజయంన్యూస్)

వైరా మండలం కోష్టాల గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజు తల్లి గారు కరుణమ్మ పరమ పదించిన సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలుపుతూ నివాళులు అర్పించిన రాష్ట్ర సీఎల్పీ నాయకులు మధిర ఎమ్మెల్యే శ్రీ భట్టి విక్రమార్క మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పూవాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాందాస్ నాయక్. బాలాజీ నాయక్. జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి.కాంగ్రెస్ నాయకులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి. నిడమనూరు వంశీ పారుపల్లి విజయ్ కుమార్ ఆదిమూలం శ్రీనివాస్ బోల్లెద్దు రాజేందర్ తదితరులు నివాళులర్పించినారు.

# భద్రాద్రిరామయ్యను దర్శించుకున్న తాతామధు

## ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు, పార్టీ నాయకులు

(భద్రాచలం-విజయంన్యూస్)

భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తేల్లం వెంకట్రావు సోమవారం భద్రాద్రిరాముడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీకి అర్చకులు, దేవదాయశాఖ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ఇన్చార్జిగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ని నియమించిన తర్వాత నియోజవర్గానికి వచ్చిన శుభ సందర్భంగా సీతారాముల వారి ఆశీర్వాదం





పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులు మరియు భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భద్రాద్రి రామయ్యను అభివద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నరు. భద్రాచలంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారంగా రూ.1000 కోట్లతో కరకట్ట విస్తరణ చేస్తున్నామని, నిన్న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయాల్సి ఉందని, వాతావరణం సహాకరించలేదని అన్నారు. విస్తరణ పనులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. భద్రాచలంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయబోతున్నామని, భద్రాద్రిని అభివద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గంగా మార్చబోతున్నమని అన్నారు.

# సంక్షోభం నుండి సంక్షేమ బాట'

## - ప్రభుత్వ హాస్టళ్ల సమస్యలపై ఆయా శాఖలు పనితీరుకు ఎండగడుతూ రాసిన సమాహారమే ఈ సంపటి

## - మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఖమ్మం, అక్టోబర్ 2(విజయం న్యూస్):

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సంక్షోభంలో కూరుకపోయాయని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. హాస్టళ్లను సంక్షోభంలో నుండి బయట పడేయలంటే అందరూ ఈ సంక్షోభం నుండి సంక్షేమ బాట పుస్తకాన్ని చదవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఖమ్మం లో టెండర్ రూట్స్ స్కూల్ లో జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో విశ్రాంతి సహాయ గిరిజన సంక్షేమ అధికారి కోమాకుల సీతారాములు రచించిన సంక్షోభం నుండి సంక్షేమ బాట



పుస్తకాన్ని గుమ్మడి నర్సయ్య అవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షత న జరిగిన సభలో గుమ్మడి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తోందని విమర్శించారు. సీతారామారావు తన పరిశీలనలో వెల్లడైన అనేక అంశాలను ఈ పుస్తకంలో పొందు పరిచారని అన్నారు. ఆయన అనుభవాలను వ్యాసాల రూపంలో మనముందుకు తీసుకొచ్చారని అన్నారు. ఈ వ్యాసాలు నేటి సమాజానికి బాగా ఉపయోగ పడతాయని అన్నారు. ఇంకా సభలో సంక్షేమ శాఖ డిడి కస్తా ల సత్యనారాయణ, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి, టిపిటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.మనోహర్ రాజు, ప్రముఖ రచయిత ఖుర్షిద్, మద్దెర్ల రమేష్, పంజాల ఐలయ్య, రవిమారుత్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం పాల్గొన్నారు.

# పేదలు ఆత్మగౌరవంతో బతకాలనేదే సీఎం లక్ష్యం

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నిరుపేదలు ఆత్మగౌరవంగా బతకాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 15, 27, 28వ డివిజన్లలో రూ. 16.90 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా 15వ డివిజన్ అల్లీపురంలో రూ.9.89 కోట్లతో నిర్మించిన 168 డబుల్ బెడ్ రూం ఇళ్ల, రూ. 2 కోట్ల ఎస్ఎఫ్సి నిధులతో నిర్మించిన అధునాతన వైకుంఠధామం, రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 %ఖజ% విద్యుత్ సబ్ స్టేషన్ లను మంత్రి ప్రారంభించారు. రూ.90లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల సుడా నిధులతో నిర్మించిన సీసీ రోడ్స్ ను ఆయన ప్రారంభించారు. పుట్టకోటలో రూ.50లక్షల ఎల్ఆర్ఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 27వ డివిజన్ లో రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు, 28వ డివిజన్ లో రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బతకాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగానే రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వమే కట్టించి, పేదలకు పంపిణీ చేస్తున్నదని అన్నారు. పైసా ఖర్చు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఏదో ఓ ఇంటికి ఇంత డబ్బు, మెటీరియల్ ఇచ్చి చేతులు దులుపుకోకుండా, ప్రభుత్వం పేదల ఆత్మగౌరవం పెంచే విధంగా ప్రభుత్వ స్థలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించిందన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని ఆయన తెలిపారు. లబ్ధిదారులతో కలిసి ఇండ్ల ప్రవేశం చేయడం, పాలు పొంగించడం అనందంగా ఉందన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా ఉన్నదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నదన్నారు. దీనికి అదనంగా సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి మంజూరు కాగా, మరో వెయ్యి మందికి కూడా పథకం వర్తింపజేసి,



మొత్తం నాలుగు వేల మందికి మంజూరు పత్రాలు అందజేశామని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తుందని, తద్వారా రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండి అధిక దిగుబడులు వచ్చి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని మంత్రి తెలిపారు. ఖమ్మంలో నలు దిక్కుల అభివృద్ధి చేసుకున్నామని, కార్పొరేషన్ లోని ప్రతి డివిజన్ లో దాదాపు రూ.13 కోట్లకు పైగా కేవలం రోడ్లు, సీసీ డ్రెయిన్లు ఇతర మౌలిక సదుపాయాల కోసమే నిధులు మంజూరు చేసి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో అల్లిపురం ప్రాంత చిరకాల కోరిక నెరవేరిందన్నారు.లో వోల్టేజ్, విద్యుత్ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానిక డివిజన్ లోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు. అంతిమ సంస్కారం ఘనంగా ఉండాలని రూ. 2 కోట్లతో అన్ని వసతులతో వైకుంఠదామం నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ లు రావూరి కరుణ సైదు బాబు, పగడాల శ్రీవిద్య, గజ్జెల లక్ష్మీ వెంకన్న, విద్యుత్ ఎస్ఈ సురేందర్, ఆర్ అండ్ బి ఈఈ శ్యాం ప్రసాద్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహశీల్దార్ సిహెచ్. స్వామి, ఎఫ్ఎస్సీఎస్ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# హస్తం సత్తా చాటి... గులాబీ పార్టీని తుంచేద్దాం..!





**- కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దాం**

**- పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**- రూరల్ మండల ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశం**

**(ఖమ్మంరూరల్-విజయం న్యూస్):**

హస్తం సత్తా చాటి... గులాబీ పార్టీని తుంచేద్దామని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, మద్దులపల్లి, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, వెంకటగిరి తదితర గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాత, కొత్త కాంగ్రెస్ అనే తేడా ఉండొద్దని మనమందరం కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దామన్నారు. బీఆర్ఎస్ ఓటమే మనందరి అంతిమ లక్ష్యంగా ఉండాల న్నారు. తెలంగాణలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇవ్వాలన్నారు. అభ్యర్థి ఎవరైనా వారి గెలుపునకు మనం కృషి చేయాలని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుదామని పేర్కొన్నారు. తమ్మినేని నవీన్, నల్లపునేని అప్పారావు, యలసాని శివా రెడ్డి, శ్రీనివాస్, బైరు హరినాథ్ బాబు, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని తదితర ముఖ్యనాయకులను కలిశారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు మురళి, కర్లపూడి భద్రకాళి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.

**ఏన్కూరు. అక్టోబర్ 2 (విజయం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. సోమవారం ఏన్కూరు లో మండలం మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఆరు గ్యారెంటీ వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. త్వరలోనే గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ మహిళ ఇంచార్జ్ షేక్ బేగం, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు మంజుల పాల్గొన్నారు

# మిమిక్రీ కళాకారుడు దయాకర్ స్వామికి డాక్టరేట్

## 15 రాష్ట్రీయ, 3 జాతీయ అవార్డులు

**ఖమ్మం, అక్టోబర్ 2(విజయం న్యూస్):**



ఖమ్మం నగరానికి చెందిన మిమిక్రీ కళాకారుడకు ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆపిల్ ఎమోషన్ హెూసూరు యూనివర్సిటీ వారు తమిళనాడు ప్రభుత్వము నుండి డాక్టరేట్ అవార్డును అందజేశారని మిమిక్రీ కళాకారుడు డాక్టర్ దామెర దయాకర్ స్వామి తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఇష్టంగా స్వయంగా సాధన చేసి ప్రారంభించిన మిమిక్రీ కళను ప్రప్రదమంగా 10వ తరగతిలో ప్రారంభించి ఉపాధ్యాయుల ద్వారా ప్రోత్సాహాన్నీ, మన్ననలను పొందానని తెలిపారు. డాక్టర్ వేణుమాధవ్ చేస్తున్న మిమిక్రీని చూస్తూ.. స్వీయ సాధనచేసి రాష్ట్రస్థాయిలో 15 అవార్డులు, జాతీయస్థాయిలో మూడు అవార్డులు అందుకున్నట్లు ఆయన తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మిమిక్రీ కళకు పూర్తిస్థాయి సమయం కేటాయించి ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలను సైతం పక్కనపెట్టి మిమిక్రీని సాధన చేశానని తెలిపారు. కానీ నేడు కళాకారులకు ప్రోత్సాహం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఉన్నత స్థాయిలో గుర్తింపు రావడంలేదని, ప్రతిభగల కళాకారులను గుర్తించి ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో భోగా గిరి, వనం అప్పాజీ, వడ్డే రామారావు పాల్గొన్నారు.

# శౌర్య జాగరణ యాత్రకు ఘన స్వాగతం

**ఏన్కూరు, అక్టోబర్ 2(విజయం న్యూస్):**



విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్తంగా చేపట్టిన శౌర్య జాగరణ యాత్రకు గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. సోమవారం ఈ యాత్ర ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేట, రాజలింగాల, బిఆర్ పురం, టిఎల్ పేట మీదుగా ఏన్కూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కోలాట మహిళా బృందాల ఆధ్వర్యంలో కోలాటం నృత్యాలు చేస్తూ రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఏన్కూరు ప్రధాన సెంటర్ లో కోలాటం నృత్యాలు చేశారు. హిందూ రాష్ట్ర నిర్మాణ మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని శౌర్య జాగరణ నిర్వహణ సమితి వారు కోరారు. భారతమాత పిలుపును ఆలకించి సంఘటిత హిందూ యువశక్తిని నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి కార్యకర్తలు, రామభక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతా గాంధీజీ స్మరణలోనే

**ఖమ్మం, అక్టోబర్ 2(విజయంన్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారత జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రోజంతా ఆయన్ను యాది చేసుకుంటూ పలు కార్యక్రమాలను చేపట్టారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, అన్ని రాజకీయ పార్టీలు, ఆ పార్టీ నాయకులు ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ లో ఉన్న గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణువారియర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మేయర్ పూనకొల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆర్డీవో గణేష్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల స్వేచ్ఛా వాయువుల కోసం గాంధీజీ చేసిన అలుపెరగని పోరాటం ఎందరికో స్ఫూర్తినిచ్చిందన్నారు. అహింసా మార్గంలో దేన్నైనా జయించవచ్చని నిరూపించిన గాంధేయ మార్గంలోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యకాంక్షకు అనుగుణంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని, మహాత్ముడి ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా పల్లెలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో

జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతిఒక్కరికి ఆదర్శమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.



### మహాత్ముడికి నివాళ్లు అర్పించిన సీఎల్పీ నేత భట్టి

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మధిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి శాశ్వతంగా నిలిచిపోయే స్ఫూర్తిని నింపారని, యుద్దానికి కత్తులే, గన్నులే కాదు..శాంతియుత పోరాటం కూడా ఒక యుద్దమేనని నిరూపించారని తెలిపారు. మహాత్ముడ్ని అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



### గాంధీజీ భావాలు ఎందరికో స్ఫూర్తి: పొంగులేటి

గాంధీజీ ఆలోచనలు... భావాలు... సిద్దాంతాలు ఎందరికో స్ఫూర్తి అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తన సిద్ధాంత బలంతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చారన్నారు. ఆయన పోరాట పంథా వినూత్నమైనదని కొనియాడారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు నివాళ్లు అర్పించారు.



### విశ్వ మార్గదర్శి గాంధీ: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

అహింసే ఆయుధంగా స్వాతంత్ర సంగ్రామం నడిపించిన విశ్వ మార్గదర్శి మహాత్మా గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... స్వాతంత్ర పోరాటంలో గాంధీ శాస్త్రి ల సేవలు కొనియదారు. నేటికీ కాంగ్రెస్ వారు చూపిన బాటలోనే పార్టీ ముందుకు పోతుందని రాహుల్ గాంధీ కూడా ప్రేమ,స్వేచ్ఛ, సమానత్వం అహింసా కోసం పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, రాయల నాగేశ్వరరావు, దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,దర్శి చెన్నారావు, గంగరాజు యాదవ్, మద్దినేని రమేష్, గజ్జెల్లి వెంకన్న,బాణాల లక్ష్మణ్, పాల్గొన్నారు.



**మణుగూరు అక్టోబర్ 2 విజయం న్యూస్** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



**మణుగూరు అక్టోబర్ 2 విజయం న్యూస్** అశ్వాపురం మండలంలోని నెల్లిపాక రెవిన్యూ పరిధిలో మొండికుంట గ్రామ కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి సీనియర్ నాయకులు బుర్రి సాయిలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు ,మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



**ఏన్కూరు, అక్టోబర్ 2(విజయం న్యూస్):** ఏన్కూరు మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలచోట్ల గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ నింపిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పలువురు కోరారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**(ఖమ్మం కార్పొరేషన్- విజయం న్యూస్)** ప్రపంచానికి శాంతి అహింసా మార్గాన్ని చూపించిన దార్శినికుడు జాతి పిత మహాత్మా గాంధీ అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కొనియాడారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరంలో గాంధీ చౌక్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలకు శాంతియుత మార్గంలో స్వేచ్ఛా స్వాతంత్రాలనుప్రసాదించిన మహనీయుడు బాపూజీ అని అన్నారు.



### సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య

**(సత్తుపల్లి-విజయంన్యూస్)** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత తదితులున్నారు.



### భద్రాచలంలో మహాత్మగాంధీకి నివాళ్లు అర్పించిన తాతామధు

భద్రాచలం నియోజవర్గంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కరకట్ట మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కలలను నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సుపరిపాలన కొనసాగుతుందని కొనియాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయస్థాయిలో భారత రాష్ట్ర సమితి రాణించి, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాల విజయాలను యావత్ దేశ ప్రజలకు అందించే దిశగా మహాత్మా గాంధీ జీ కలలుకన్న ప్రతి కలను నెరవేరుస్తారనే ఆశాభావం వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



### గాంధీజీ జయంతి రోజున శాంతియుత నిరాహార దీక్ష

**శాంతి సత్యం అహింసా గాంధీజీ మార్గంలో చంద్రబాబు అక్రమ అరెస్టు పై ఒకరోజు నిరసన దీక్ష**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, ఆధ్వర్యంలో సత్యం, అహింసా, శాంతియుత పోరాటానికి ప్రతీక అయిన మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా వారి చిత్రప టాలకు పూలమాల వేసి కార్యాలయంలోని అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి, అనంతరం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో బాబు ఒకరోజు నిరసన దీక్షకు దిగారు, అలాగే రాజమండ్రిలో నారా భువనేశ్వరి, ఢిల్లీలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఒకరోజు నిరసన దీక్ష చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మండపల్లి రజినీ, అధికార ప్రతినిధి చుండూరి రాజరాజేశ్వరి, వెలగపూడి విజయలక్ష్మి, కామ అనిత, పెంట్యాల వైదేహి,సూర్యదేవర నాగమణి, దీవెల రాములమ్మ, యం. ప్రమీల, జి.వసంత, యం.లక్ష్మి, కే.రాములమ్మ, యం. రజినీ, దొండపాటి త్రిపురాదేవి, దండ తులసమ్మ, పద్మనాభుల నారాయణ రావు, రాతికొండ అశోక్, రావెళ్ళ అనంతరామయ్య, కొలికొండ మురళి, కర్నాటి అశ్విని కుమార్, చిరుమామిల్ల రవి, నల్లమల రంజిత్,ఆర్య ప్రసాద్, మందా వెంకటనారాయణ, రేమల్ల వెంకన్న, పాలడుగు కృష్ణప్రసాద్, పాల్వంచ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, చేతుల నాగేశ్వరరావు,తుల్లూరి మోహనరావు, పొదిల భూపతి, బి.వి.రాఘవులు,బడే సాహెబ్, బొడిపుడి రవి,నల్లమోతు కర్నాటి సీతారాములు, టి.వి.రాజు, ధూళిపాళ్ల నాగేశ్వరరావు, దొబ్బల మురళి,పొలవరపు బోస్ బాబు, సీతారాములు, కాటంనేని వీరభద్రరావు, దీవెల వీరనారాయణ, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్,కొల్లు పూర్ణ, బైరు అప్పారావు, వడ్డురి బాబు, తాళ్లూరి నారాయణరావు, జక్కంపూడి రామంజయ్య, నారపనేని శంకర్, చల్లగుండ్ల రమేష్, పూనాటి కోటి, చావా నరేందర్, తదితరులు పాల్గొన్నారు.